


ESTD : 1999

# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY

## ఉమ్మడి నల్గొండ జిల్లా

బుధవారం 20-05-2026 | పేజీలు :08

## సీఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహించవద్దు

### -జడ్పీ సీఈవో బి.శిరీష

**మునగాల, మే19 (విజన్ ఆంధ్ర)**



సీఎంఆర్ సరఫరాలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జడ్పీ సీఈవో హెచ్చరించారు. మంగళవారం మండల పరిధిలోని తాడ్వాయి సమీపంలోని బాలాజీ రైస్ మిల్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎంఆర్ లక్ష్యాలను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని, ఆలస్యం చేసిన మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వానికి సమయానికి బియ్యం సరఫరా చేయడం మిల్లర్ల బాధ్యత అని స్పష్టం చేశారు. సీఎంఆర్ సరఫరాలో పారదర్శకత పాటించి ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో ఎంపిడివో రమేష్ దీన్ దయాళ్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రామారావు, మునగాల కార్యదర్శి చంద్ర శేఖర్ పాల్గొన్నారు..

## ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

### లారీల్లోకి ధాన్యం బస్తాల ఎగుమతిని స్వయంగా పర్యవేక్షించిన కలెక్టర్

**తుంగతుర్తి, మే 19 (విజన్ ఆంధ్ర):**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా బస్తాల్లో కాంటా పూర్తయిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.మంగళవారం తుంగతుర్తి మండల కేంద్రంతో పాటు పలు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సూర్యతండ మాజీ సర్పంచ్ నాకావత్ యాకో నాయక్ మాట్లాడుతూ తమ గ్రామంలో బస్తాల్లో కాంటా పూర్తయినప్పటికీ లారీలు అందుబాటులో లేకపోవడంతో ధాన్యం నిల్వగా ఉందని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులతో వెంటనే మాట్లాడి లారీలు ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.రైతులు పంపిన ధాన్యంపై మిల్లర్లు అనవసరంగా కోతలు విధిస్తే సహించబోమని, అలాంటి వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. (మిగతావార్త 2వ పేజీలో )

## పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలి

### ఎస్పీ శరత్ చంద్ర పవార్

### జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్ష సమావేశం

### రోడ్డు ప్రమాదాలు,మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి




**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే 19 (విజన్ ఆంధ్ర):**
జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ,నేర నియంత్రణ,రోడ్డు ప్రమాదాల నివారణ,మాదకద్రవ్యాల నియంత్రణతో పాటు ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించే విధంగా సమర్థవంతంగా పని చేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లాలో నమోదైన పోక్సో, గ్రేవ్,నాన్ గ్రేవ్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల పురోగతి, పెండింగ్ కేసుల స్థితి, కోర్టు విచారణలు,నేరస్తులకు శిక్షలుపడేలా తీసుకుంటున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.యూఐ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. కోర్టు అధికారులతో సమన్వయం చేసుకుంటూ సీసీ నంబర్లు పెండింగ్,వారెంట్ల అమలు, పెండింగ్ సమన్ల తక్షణ అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితులకు శిక్షలు పడే విధంగా పనిచేయాలని,మాదకద్రవ్యాల సరఫరా,రవాణా,వినియోగంపై కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని ఎస్పీ ఆదేశించారు.పాఠశాలలు, కళాశాలలు,హాస్టళ్లు,ప్రజా ప్రదేశాల వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు.జిల్లాలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో నేషనల్ హైవేలు,స్టేట్ హైవేలు,ప్రమాదకర కూడళ్ల వద్ద ప్రత్యేకనిఘా ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు.అధిక వేగం,నిర్లక్ష్య డ్రైవింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడంపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయడంతో పాటు హెల్మెట్,సీట్ బెల్ట్ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో విజిబుల్ పోలీసింగ్ పెంచాలని, రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను ముమ్మరం చేయాలని ఆదేశించారు.దొంగతనాలు, చోరీలు,చైన్ స్నాచింగ్ వంటి నేరాల నివారణకు గస్తీలు నిర్వహించాలని,హిస్టరీ షీటర్లు, రౌడీ షీటర్ల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని తెలిపారు.ప్రాపర్టీ కేసుల్లో రికవరీపై ప్రత్యేక దృష్టి సారించి బాధితులకు ఆస్తులను త్వరితగతిన అందజేయాలని సూచించారు.డయల్ 100కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకోవాలని,బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని తెలిపారు. సైబర్ నేరాల పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని,బ్యాంక్ మోసాలు, ఓటీపీ మోసాలు, (మిగతావార్త 2వ పేజీలో )

## బీఆర్ఎస్ సభ రైతు హంతకుల సభలా ఉంది

### డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత

### పదేళ్ల పాలనలో రైతులను మోసం చేశారని విమర్శ

### మంత్రి ఉత్తంపై ఆరోపణలు చేస్తే సహించమని హెచ్చరిక

**ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో, మే19 (విజన్ ఆంధ్ర):**
బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద జరిగిన సభను చూస్తే రైతు హంతకుల సభను తలపించిందని డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత ఎద్దేవా చేశారు. 10సంవత్సరాలు తెలంగాణలో పాలన చేసిన కేసీఆర్,వారి చెంచాలు రైతులకు ద్రోహం చేసి వారికి ఖజానా నింపుకున్నారని ఆయన ఆరోపించారు.ఏకకాలంలో రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ అంటూ రైతులను ముంచిన హంతకులని అన్నారు.బీఆర్ఎస్ పాలనలో సుమారు పదివేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని,కల్లాల వద్ద రైతులు చనిపోయిన సంఘటనలు నేటికీ గుర్తుకు ఉన్నాయన్నారు.ఖమ్మంలో మిర్చి రైతులకు బేడీలు వేసి హింసించిన సంఘటనలు ప్రజలు మర్చిపోలేదన్నారు. వరి వేస్తే ఉరి అని రైతులను మోసం చేసింది కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు.మోడీ లాంటి ఫాసిస్టు రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తీసుకువస్తే వారికి వంత పాడింది కేసీఆర్ అని విమర్శించారు.నల్గొండ జిల్లాలో మిల్లర్లతో కుమ్మక్కై వంద కోట్లు సంపాదించింది ఆనాటి మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రమే అని ఆరోపించారు.వారి అక్రమ దందాకు సీఎం రేవంత్ రెడ్డి చెక్ పెట్టి సన్న బియ్యం ఇస్తున్నారని గుర్తు చేశారు.దేశభక్తుడు,



నిజాయితీపరుడైన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించమని,బీఆర్ఎస్ నాయకుల నాలుక తెగ కోస్తామని హెచ్చరించారు. ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు మంత్రిగా రాష్ట్ర ప్రజలకు సేవలు అందించిన ఉత్తంకుమార్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని అన్నారు. ప్రజానాయకునిగా అందరి మన్ననలు పొందిన ఉత్తంకుమార్ రెడ్డి కాలిగోటికి బీఆర్ఎస్ నాయకులు సరిపోరని అన్నారు.ఉచిత కరెంటు,2 లక్షల రుణమాఫీ, ప్రతి క్వింటాలుకు 500 బోనస్ తీసుకువచ్చి దేశ చరిత్రలో నిలిచిపోయిన పాలన అందిస్తున్నది (మిగతావార్త 2వ పేజీలో )

### చివరి గింజ వరకు కొంటాం

## రైతులు ఎవరు అధైర్య పడొద్దు

### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**బీబీనగర్, మే 19 (విజన్ ఆంధ్ర)**
పిలాయిపల్లి గ్రామంలోని ఇంద్రాకిలాద్రి రైస్ మిల్లును నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ బీబీనగర్ మండలం రుద్రవెల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందుతున్న సౌకర్యాలు, ధాన్యం తరలింపు పరిస్థితులను సంబంధిత అధికారులతో కలిసి క్షుణ్ణంగా పరిశీలించారు. (మిగతావార్త 2వ పేజీలో )

## విధుల పట్ల అంకితభావం కలిగిన పారుపల్లి సోమనరసయ్య

**గుండాల, మే 19 (విజన్ ఆంధ్ర):**



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులతో పాటు పాఠశాలలో పనిచేసే ప్రతి ఉద్యోగి పాత్ర ఎంతో కీలకం. ముఖ్యంగా విద్యా ర్థులకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించడంలో స్వీపర్ల సేవలు మరింత ముఖ్యమైనవి. అలాంటి సేవలను నిబద్ధతతో, క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు ఆదర్శంగా నిలిచిన స్వీపర్ పారు పల్లి సోమనరసయ్యకు ప్రత్యేక గుర్తింపు లభించింది.గత రెండు దశాబ్దాలుగా పాఠశాలలో స్వీపర్‌గా విధులు నిర్వహిస్తున్న సోమనరసయ్య ప్రతిరోజూ సమయానికి పాఠశాలకు హాజరవుతూ తన పనిని అత్యంత అంకితభావంతో నిర్వహిస్తున్నారు. పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచడం మాత్రమే కాకుండా, విద్యార్థులకు మంచి వాతావరణం కల్పించడంలో ఆయన చేస్తున్న కృషి అందరి ప్రశంసలు అందుకుంటోంది. 2025--26 విద్యా సంవత్సరంలో అత్యధిక ఎఫ్ఆర్ఎస్ నమోదు శాతాన్ని 90 శాతానికి పైగా సాధించడంలో ఆయన పాత్ర కీలకంగా నిలిచింది. ఈ నేపథ్యంలో పాఠశాల డైరెక్టర్ నవీన్ నికోలస్ ఐఏఎస్ సోమనరసయ్య సేవలను అభినందిస్తూ ప్రశంసా పత్రాన్ని పంపించారు. విధులను క్రమశిక్షణతో, నిబద్ధతతో నిర్వహించడం ఇతర స్వీపర్లకు ఆదర్శంగా నిలుస్తోందని ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎర్ర సుధాకర్ మాట్లాడుతూ, పాఠశాల అభివృద్ధిలో ప్రతి ఉద్యోగి పాత్ర సమానమని, సోమనరసయ్య సేవలు పాఠశాల పనితీరును మెరుగుపర్చడంలో ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. ఆయన అంకితభావం పాఠ శాలకు గర్వకారణమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పాఠశాల మరిన్ని విజయాలు సాధించేందుకు ఇలాంటి సేవాభావం కలిగిన వ్యక్తులు అవసరమని కొనియాడారు.గ్రామస్థులు, పాఠశాల సిబ్బంది కూడా సోమనరసయ్య సేవలను అభినందిస్తూ, వృత్తి పట్ల ఆయన చూపుతున్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఒక సాధారణ ఉద్యోగి కూడా తన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తిస్తే సమాజంలో ప్రత్యేక గుర్తింపు పొందవచ్చని సోమనరసయ్య నిరూపించారని అభిప్రాయపడ్డారు.

## రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం

### టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి తూముల భుజంగరావు

**పెన్ పహాడ్, మే 19( విజన్ ఆంధ్ర ):**



ఎన్నికల సమయంలో స్థానిక ప్రజలకు, రైతులకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాం" అని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ మార్కెట్ చైర్మన్ తూముల భుజంగరావు స్పష్టం చేశారు. మండలంలోని పొట్లపహాడు గ్రామం నుండి అన్నారానికి వెళ్లే రహదారిపై నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను మంగళవారం నాడు ఆయన స్థానిక సర్పంచ్ మేకపోతుల చిన్న లింగయ్యతో కలిసి శాస్త్రోక్తంగా, ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తూముల భుజంగరావు మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికల వేళ ఈ ప్రాంత ప్రజల ఇబ్బందులను చూసి, ఇక్కడ బ్రిడ్జి నిర్మిస్తామని రైతులకు, ప్రయాణికులకు తాము హామీ ఇచ్చామని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన వెంటనే నిధులు మంజూరు చేయించి, నేడు పనులను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తయితే రైతులకు పంట పొలాలకు వెళ్లడానికి, అలాగే ప్రయాణికులకు దశాబ్దాలుగా ఉన్న రవాణా ఇబ్బందులు పూర్తిగా తొలగిపోతాయని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గంగారపు సురేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారాయణ శ్రవణ్ కుమార్ రెడ్డి, రామినేని నవీన్ కుమార్, మేకల నగేష్ , నారాయణ రామిరెడ్డి, ఎగ్గడి నాగయ్య, మేకపోతుల సుందర్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ ఉప సర్పంచ్

**దామరచర్ల, మే 19 ( విజన్ ఆంధ్ర ):**



దామరచర్ల మండలంలోని కల్లేపల్లి చెందిన బిఆర్ఎస్ పార్టీ ఉప సర్పంచ్ దీరావత్ హుస్సేన్ నాయక్ మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆయనకు కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు చెప్పారు . సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ , మహిళలకు ఉచిత బస్ ప్రయాణం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువైనట్లు చెప్పారు. కాంగ్రెస్ లో చేరిన ఉప సర్పంచ్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ నాయకత్వంలో పనిచేసేం దుకు గాను బిఆర్ఎస్ పార్టీని వీడినట్లు ఆయన చెప్పారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్ , నెహ్రూ నాయక్ , వెంకటేశ్వర్లు నాయక్ ,లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

**దామరచర్ల, మే 19 ( విజన్ ఆంధ్ర ):**



బంగారు మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. దామచర్ల మండలంలోని కల్లేపల్లి గ్రామంలోని బంగారు మైసమ్మ తల్లి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్మాణ పనులను అధి కారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం అయిన బంగారు మైసమ్మ ఆలయానికి ఎంతో విశిష్టత ఉందన్నారు. తెలంగాణ తోపాటు ఆంధ్రా ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్ద ఎత్తున వస్తున్నట్లు చెప్పారు. గిరిజనుల సంస్కృతి ,సంప్రదా యా లకు తగ్గట్లు ఆలయ నిర్మాణం ఉండాలని చెప్పారు. నాణ్యత గా నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు స్కైలాబ్ నాయక్ ఆలయ ఈవో కొండారెడ్డి, ఆలయ చైర్మన్ దస్రు నాయక్ తో పాటు కాంగ్రెస్ నాయ కులు నెహ్రూ నాయక్ , వెంకటేశ్వర్లు నాయక్ , లింగా నాయక్ పాల్గొన్నారు.

## వైభవంగా బొడ్రాయి సప్తమ వార్షికోత్సవం

**పాలకవీడు, మే19 (విజన్ ఆంధ్ర):**



పాలకవీడు మండలం బెట్టే తండాలో బొడ్రాయి సప్తమ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గ్రామ సర్పంచ్‌మాలోతు బుజ్జి మోతి లాల్ నాయక్ నేతృత్వంలో గిరిజన సాంప్రదాయం ఉట్టిపడేలా వార్షికోత్సవ వేడుకలు అంబరాన్నంటాయి. గిరిజన మహిళలు తమ తమ గృహాల నుండి బోనాలను తలపై ధరించి సతీ సమేతంగా గ్రామ పెద్దలతో కలిసి పలు వీధుల్లో ఊరేగింపు నిర్వహిస్తూ బొడ్రాయి వద్దకు తరలివచ్చారు. ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. బొడ్రాయి ప్రతిష్టా వార్షికోత్సవ సందర్భంగా గ్రామంలో సంపూర్ణంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఆయా కార్యక్రమాలలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాలోతు మోతిలాల్, ఉప సర్పంచ్ బండావత్ కిషన్, మాజీ సర్పంచ్ రవి నాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండావత్ నగేష్, వార్డు సభ్యులు మధు, శ్రీను నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు శివాజీ బండావత్ శ్రీను, సందీప్, విక్రం, వినోద్, సైదులు, మంగీలాల్, రమేష్, శ్రీనుపాల్గొన్నారు.

## పెండింగ్ కేసులు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఫేక్ లింకులు, ఆన్‌లైన్ ఫ్రాడ్‌లపై గ్రామ స్థాయిలో కూడా ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో సీసీ కెమెరాల ఏర్పాటు పెంచేలా ప్రజలు,వ్యాపార సంస్థల యజమానులతో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. సీసీ కెమెరాలు నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు.పోలీస్ అధికారులు ప్రజలతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని,పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి వ్యక్తికి గౌరవప్రదమైన సేవలు అందించాలని ఎస్పీ తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఎస్బీ డీఎస్పీ మల్లారెడ్డి,నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి,మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు,దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు,డీసీఆర్‌బీ డీఎస్పీ రవి,సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మినారాయణ,సీఐలు, ఎస్ఐలు,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సభ రైతు హంతకుల సభలా ఉంది

(మొదటిపేజీ తరువాయి)

రేవంత్ సర్కార్ అని కొనియాడారు.అవినీతి ఆరోపణలతో ఉద్యోగాలు కోల్పోయిన బీఆర్ఎస్ నేతలు మతి భ్రమించిమాట్లాడుతున్నారని అన్నారు.75 శాతం వరి ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యాయని, ఈనెల 25 లోపు 100 శాతం పూర్తి చేస్తామన్నారు.48 గంటల్లో రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని,ఎమ్మెల్యే, ఎంపీ,మంత్రులు రాత్రి పగలు లేకుండా ఐకేపీ సెంటర్లు సందర్శించి రైతులకు భరోసా ఇస్తున్నారని తెలిపారు.రైతులు,నిరుద్యోగులు, మహిళలు, మధ్యతరగతి ప్రజల దీవెనలతో 2029లో మరోసారి తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.తెలంగాణ ద్రోహులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, ఇసుక మరియు భూ దోపిడీ దారులతో కలుషితం అయిన బీఆర్ఎస్ అసలు సిసలైన సంకర జాతి అని ఎద్దేవా చేశారు.కేసీఆర్ అరాచక పాలనకు వ్యతిరేకంగా కొట్లాడి సీఎం కుర్చీ ఎక్కిన బాహుబలి రేవంత్ రెడ్డి అని అన్నారు.ఫామ్ హౌస్‌లో ఉండి రాజకీయంగా దివాళ తీసిన బీఆర్ఎస్ యజమాని మళ్ళీ తెలంగాణలో అధికారంలోకి రారని,2029లో బీఆర్ఎస్ భూస్థాపితం అవుతుందని అన్నారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యాల రవీందర్ రెడ్డి,బోడ స్వామి,పగిళ్ల రాజు, చర్లపల్లి గౌతమ్,మధగోని వెంకన్న,వావిళ్ల దేవదాస్, నాగరాజు,పొట్ట మధు,శరత్, వినీత్,సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి

(మొదటిపేజీ తరువాయి)

తుంగతుర్తి స్టేడియంలో నిల్వ ఉంచిన ధాన్యపు బస్తాలను లారీలు పిలిపించి తక్షణమే ఎగుమతి చేయించడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా రైతులకు అసౌకర్యం కలగకుండా కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు అన్ని సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ దయానందం, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు రమేష్ బాబు, ఎంపీడీవో శేష్ కుమార్, జిల్లా మరియు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.


## చివరి గింజ వరకు కొంటాం

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం కేంద్రాల వద్ద ఉన్న రైతులతో ఎమ్మెల్యే మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే రైస్ మిల్లర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని, కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను వినియోగించి ధాన్యం నిల్వ ప్రక్రియ చేపట్టాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండాఅవసరమైన ఏర్పాట్లుచేయాలని అధికారులకు సూచించారు.ప్రతి రైస్ మిల్లు, ఐకేపీ, పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరంపర్యవేక్షించాలనిఅధికారులను ఆదేశించారు.హమాలీలు, లారీల కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకుని, ధాన్యం తరలింపు ప్రక్రియలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని సూచించారు. కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.అక్కడక్కడ ఎదురవుతున్న సమస్యలను అన్ని శాఖల సమన్వయంతో పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే ధాన్యం ఎగుమతి సమస్యలు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. భారతీయ జనతా పార్టీ నాయకులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు పోట్ల శ్యామ్ గౌడ్ ,పిఏసిఎస్ వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్ ,మండల పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి ,సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ ,ఆశోక్ రెడ్డి ,మాజీ ఎంపీటీసీ గోలినరేందర్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,రైతులు ,అదికారులు తదితరులు పాల్గొన్నారు ..

## జనావాసాల మధ్య సెల్ టవర్ వద్దు

**అనంతగిరి,మే 19 (విజన్ ఆంధ్ర):**




నివాస గృహాల మధ్య సెల్ఫోన్ టవర్ ను ఏర్పాటు చేయవద్దని మండల పరిధిలోని గోండ్రియాలా గ్రామ ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం సెల్ఫోన్ టవర్ నిర్మాణ విషయంపై అభ్యంతర వ్యక్తం చేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు అందజేశారు. ఈ క్రమంలో జననివాసాల మధ్య సెల్ టవర్ నిర్మించవద్దని వారు పేర్కొన్నారు. నిర్మాణానికి కేటాయించిన భూమి గ్రామపంచాయతీకి సంబంధించినదని అనుమానం వ్యక్తం చేస్తూ అట్టి భూమినీ కొందరు వ్యక్తులు ఆక్రమించి ఆ స్థలంలో టవర్ నిర్మాణానికి ప్రయత్నిస్తున్నట్లు వారు తెలిపారు. నివాస గృహాలకు సమీపంలో టవర్ నిర్మించడం ద్వారా భవిష్యత్తులో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని, రేడియేషన్ ద్వారా చిన్నపిల్లలకు, వృద్ధులకు ఇబ్బంది కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బలమైన గాలులు, వర్షాలకు నిర్మించబోయే టవర్ ద్వారా ఇబ్బందులు ఎదురవుతాయని నిర్మాణ భద్రత విషయంలో కూడా వారు అభ్యంతరపడ్డారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ పరిధిలో గల భూమిని ఆక్రమించిన విషయంలో సమగ్ర విచారణ జరిపి నిర్మాణ పనులను నిలిపివేయాలని, ఆ భూమిని గ్రామ పంచాయతీ కి అప్పగించాలని వారు దరఖాస్తులో పేర్కొన్నారు. ఈ నేపథ్యం లో దరఖాస్తును గ్రామపంచాయతీ కార్యదర్శికి అందజేశారు. ఈ విషయంపై గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ టవర్ నిర్మాణానికి సంబంధించి ఎటువంటి అనుమతులు తన నుండి ఇవ్వలేదని గ్రామస్తులు అభ్యంతరం తెలిపిన మేరకు నిర్మాణ పనులు నిలిపివేస్తామని తెలిపారు.

## రోడ్డు ఆక్రమణలపై మున్సిపాలిటీ అధికారులు ఉక్కుపాదం

### తోపుడు బండ్లు, అక్రమ దుకాణాల తొలగింపు

**కోదాడ, మే 19 (విజన్ ఆంధ్ర):**



కోదాడ పట్టణంలో రోజురోజుకూ పెరుగుతున్న రోడ్డు ఆక్రమణలపై మున్సిపాలిటీ అధికారులు ఉక్కుపాదం మోపారు. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగిస్తూ, పాదచారుల ప్రాణాలకు ముప్పుగా మారిన ఫుట్‌పాత్ ఆక్రమణలపై ఆపరేషన్ రోప్ పేరుతో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కఠిన చర్యలు చేపడుతున్నామని ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలోని రంగ థియేటర్ చౌరస్తా నుంచి శ్రీనివాస్ థియేటర్ వరకు మున్సిపాలిటీ సిబ్బంది భారీ ఎత్తున తనిఖీలు నిర్వహించారు. ఫుట్‌పాత్‌లను పూర్తిగా ఆక్రమించి వ్యాపారం చేస్తున్న తోపుడు బండ్లు, తాత్కాలిక షాపులు, రోడ్డుమీదకు విస్తరించిన దుకాణాల సామగ్రిని తొలగించారు. కొందరు వ్యాపారులు హెచ్చరికలను బేఖాతరు చేస్తూ రోడ్లను తమ అడ్డాగా మార్చుకోవడంతో అధికారులు ఈసారి ఎలాంటి రాజీ లేకుండా చర్యలు తీసుకున్నారు.పాదచారులు నడిచే ఫుట్‌పాత్‌లు పూర్తిగా మాయమవడంతో ప్రజలు రోడ్డుపైనే నడవాల్సి వస్తోందని, దీంతో ప్రమాదాలు పెరుగుతున్నాయని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ముఖ్యంగా రద్దీ సమయాల్లో ట్రాఫిక్ స్తంభించి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.డ్రైవ్‌లో భాగంగా ప్రతి దుకాణం ముందు రెడ్ లైన్ గీసి, ఆ గీత దాటి వస్తువులు పెడితే ఇకపై నేరుగా స్వాధీనం చేసుకోవడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని కఠిన హెచ్చరికలు జారీ చేశారు. "ఫుట్‌పాత్‌లు ప్రజల కోసం.. వ్యాపారాల కోసం కాదు" అంటూ అధికారులు స్పష్టం చేశారు.మున్సిపాలిటీ చేపట్టిన ఈ దండయాత్రతో ప్రధాన రహదారి కొంతవరకు ఆక్రమణల నుంచి విముక్తి పొందింది. ఇకపై పట్టణంలో ఎక్కడైనా రోడ్డు ఆక్రమణలు కనిపిస్తే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తామని అధికారులు హెచ్చరించారు. వారి వెంట హెడ్ కానిస్టేబుల్ లు బాల్క్ శ్రీనివాస్, నరహరి, మున్సిపాలిటీ సిబ్బంది నాగరాజు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ సీఈవో పరిశీలన

**బీబీనగర్, మే 19 (విజన్ ఆంధ్ర):**



రహీంఖాన్ గూడ గ్రామంలో మంగళవారం 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఉపాధిహామీ పథకంలో జరుగుతున్న పనులను యాదాద్రి భువనగిరి జిల్లా జడ్పీ సీఈవో శోభారాణి గ్రామ సర్పంచ్ నవ్వ శృతి అరవింద్ మరియు పంచాయతీ కార్యదర్శి జి. రామకిషన్ తో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమేష్ , ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం ఎంపిడీవో కార్యాయలంలో సిబ్బంది తో ఉపాధి పనుల గురించి సమీక్షా సమావేశం నిర్వహించారు.

## ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు ప్రారంభం

**గుండాల, మే 19 (విజన్ ఆంధ్ర):**




గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్న పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ఉ జూనియర్ కళాశాలలో 2026–27 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ ప్రవేశాల కోసం నోటిఫికే షన్ విడుదలైంది. ఈ విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ జి. రాము మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.కళాశాలలో బైపీసీ, ఎంపీసీ, ఈసీఈ గ్రూపుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రూపులో 40 సీట్లు అందుబాటులో ఉండగా, పదో తరగతి ఫలితాల్లో విద్యార్థులు సాధించిన మార్కుల ఆధారంగా సీట్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.విద్యార్థులు తెలంగాణ మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. తెలంగాణ మోడల్ స్కూల్ అధికారిక వెబ్‌సైట్రి(ష్ట్రజూం:7/స్త్రఎర్.వశ్రీఖఅ–స్త్రుఖఖు.స్త్రశీజ. ద్వారా దరఖాస్తు ప్రక్రియ పూర్తిగా ఉచితమని, ఎటువంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. అలాగే మొబైల్ ఫోన్ ద్వారానే సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు.గుండాల, మోత్కూర్ మండల పరిధిలోని విద్యార్థినీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ విద్యను అభ్యసించాలని ప్రిన్సిపల్ జి. రాము కోరారు.

## నూతన తహసీల్దార్ ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**అనంతగిరి, మే 19 (విజన్ ఆంధ్ర):**



అనంతగిరి మండల నూతన తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన పోలే కమలాకర్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగాకలిశారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మునుకు శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో నూతన తహసీల్దార్ ను ఆయన చాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ప్రభుత్వ పథకాలు అర్హులైన పేదలకు అందించే విధంగా కృషి చేయాలన్నారు.రేషన్ కార్డులు,భూ సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని కో రారు.ప్రభుత్వం ఆశించిన విధంగా సామాన్యులకు అందుబాటులో ఉంటూ,అవినీతికి తావు లేకుండా పారదర్శకమైన పాలన అందించాలన్నారు.కార్యక్రమంలో కొండపల్లి వాసు,గునుకుల గోపాల్ రెడ్డి,బుర్ర పుల్లారెడ్డి,,బాబు నాయక్,దేగ కొండయ్య గుర్రం వెంకటరెడ్డి ,బుర్ర నరసింహారెడ్డి,జ్ఞానేందర్ రెడ్డి,మునుకు మధుసూదన్ రెడ్డి,కుమ్మరి గురువయ్య, మట్టపల్లి ఉపేందర్,నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## బీబీనగర్ లో సైకో వీరంగం

**బీబీనగర్, మే 19 (విజన్ ఆంధ్ర):**



బీబీనగర్ పట్టణ కేంద్రం లోని మతిస్థిమితం లేని వ్యక్తి పేరు ఎండి యూసఫ్ అలియాస్ హుస్సేన్‌పేరుతో వయస్సు 40 సంవత్సరాలు శంషాబాద్ నగరా నికి చెందిన వ్యక్తి బీబీనగర్ ఏ ఎ ఎ ్ ౢ ౢ ల ో నర్సింగ్ఉద్యోగిగాచేస్తున్న మహిళపై కత్తితో దాడి చేయడం జరిగింది విషయం తెలిసిన గ్రామస్తు లు సైకో హుస్సేన్‌కు తగినగుణపాఠం చెప్పారుతదుపరి పోలీసులకు ఫిర్యా దు చేశారు గాయపడిన మహిళను చికిత్స నిమిత్తము ప్రభుత్వ ప్రాథమిక ఆస్పత్రికి తరలించారు బాధితురాలు ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు సమాచారం.

## రైతాంగ హక్కుల కోసం పోరాడిన నేత పుచ్చలపల్లి సుందరయ్య

**చిట్యాల, మే 19 (విజన్ ఆంధ్ర):**



కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, నిరాడంబర జీవితానికి ప్రతీక, కార్మిక, రైతాంగ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత కా, పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్,అవిశెట్టి శంకరయ్య లు అన్నారు.చిట్యాల మండల కేంద్రంలోని స్థానిక మేకల లింగయ్య స్మారక భవనంలో మంగళవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో జరిపిన కా, సుందరయ్య వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు.సమ సమాజ నిర్మాణం కోసం సుందరయ్య చూపిన మార్గం నేటి తరానికి స్ఫూర్తిదాయకం అని చెప్పారు.ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఐతరాజు యాదయ్య, బొబ్బిలి సుధాకర్ రెడ్డి,జిట్ట స్వామి, గుడిసె లక్ష్మీ నారాయణ,వివిధ ప్రజా సంఘాల నాయకులు పాలమాకుల అర్జున్, ఏళ్ల మారయ్య, బొడ్డు బాబురావు, బండారు శంకరయ్య,నలపరాజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమం కోసం టియుడబ్ల్యూ నిరంతర కృషి

### -టియుడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు

**మునగాల, మే19 (విజన్ ఆంధ్ర)**



జర్నలిస్టుల సంక్షేమశీ కోసం టియుడబ్ల్యూ (ఐజెయు) యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మంగళవారం మునగాలలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, భద్రత, సంక్షేమం కోసం ఐజెయు నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ప్రతి పాత్రికేయుడు యూనియన్ సభ్యత్వాన్ని తీసుకుని సంస్థ బలోపేతానికి సహకరించాలని పిలుపునిచ్చారు. అరులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు యూనియన్ తరపున మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలవనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు సభ్యత్వం నమోదు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు తాటికొండ శ్రీనివాస్, నర్సింహ రావు, శివ, దస్తగిరి, గోవర్ధన్, వెంకటేశ్వర్లు, బాలసైదా, బంగారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పీడిత వర్గాల విముక్తి కోసం పోరాడిన మహనీయుడు సుందరయ్య

**మునగాల, మే19 (విజన్ ఆంధ్ర)**



పీడిత వర్గాల విముక్తి కోసం పోరాడిన మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు అన్నారు. సుందరయ్య 41 సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమంలో అజరామరమైన నాయకుడు పుచ్చలపల్లి సుందరయ్య అని, ఆయన తన జీవితాన్ని పూర్తిగా పేదలు, కూలీలు, రైతులు మరియు పీడిత వర్గాల హక్కుల సాధనకే అంకితం చేశారని, స్వాతంత్ర్య ఉద్యమం కాలం నుంచే ప్రజల కోసం పోరాటం ప్రారంభించిన సుందరయ్య, తర్వాత కమ్యూనిస్టు భావజాలంతో సమాజంలో అసమానతలను తొలగించేందుకు కృషి చేశారని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించి, జమీందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా రైతులను సంఘటితం చేశారు. భూమి కోసం, బతుకుదెరువు కోసం పోరాడిన వేలాది మంది రైతులకు ఆయన మార్గదర్శకుడిగా నిలిచారని. సాదాసీదా జీవితం, కఠిన నిబద్ధత, ప్రజల పట్ల అపారమైన ప్రేమ ఆయన వ్యక్తిత్వానికి నిదర్శనం కొనియాడారు.. ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు చందా చంద్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు సైదా, బచ్చల కూర స్వరాజ్యం, దేశిరెడ్డి స్టాలిన్ రెడ్డి, వెంకటాద్రి, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొని వ్యక్తి మృతి

**చిలుకూరు, మే 19 (విజన్ ఆంధ్ర):**



కారు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన చిలుకూరు మండల కేంద్రంలో చోటు చేసుకుంది వివరాల్లోకి వెళ్ళగా చిలుకూరు గ్రామం ఆర్ఎన్ఆర్ కాలనీ కి చెందిన మాదాసు కోటయ్య వయసు 70 సంవత్సరాలు రోజువారి లాగే అతను తన పని ముగించుకొని ఇంటికి వచ్చే క్రమంలో రోడ్డు దాటుతుండగా హుజూర్నగర్ నుండి టి ఎస్ 29కె 9399 నెంబర్ గల కారు వేగంగా అతని ఢీకొట్టడంతో ఎగిరి కార్ అద్దం మీద పడి తీవ్ర గాయాలై అక్కడకక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు హుటా హుటా సంఘటన స్థలాన్ని చేరుకొని శవాన్ని పంచనామాకు తరలించి కేసు నమోదు చేశారు.

# ఎమ్మెల్యేను కలిసిన బెల్లంకొండ రవి

**కోదాడ, మే 19 (విజన్ ఆంధ్ర):**



కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని ఎన్నారై రవి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ రవి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పాలవరం గ్రామంలోని స్థానిక సంస్థల అభివృద్ధితో పాటు కోదాడ నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలపై ఎమ్మెల్యేతో చర్చించారు.విద్య, వైద్యం రంగాలకు సహకారం నియోజకవర్గ అభివృద్ధిలో ఎన్నారైగా తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని బెల్లంకొండ రవి ఎమ్మెల్యేకు స్పష్టం చేశారు. విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన సేవా కార్యక్రమాల్లో ముందుండి సహకరిస్తానని తెలిపారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

## తులంన్నర బంగారం,10 తులాల వెండి అపహరణ

**చిట్యాల, మే 19 (విజన్ ఆంధ్ర):**



చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో తాళం వేసిన ఇంట్లోకి దుండగులు చొరబడి రూ.2 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలను దోచుకెళ్లారు. బాధితుడు పరమేష్ తెలిపినవివరాల ప్రకారం.. ఆయన ఎస్బీఐ వెనుక ప్రాంతంలో నివా సం ఉంటున్నాడు. సోమవారం రాత్రి వేసవి వేడి కారణం గా ఇంటికి తాళం వేసి, భవనం పైభాగంలో నిద్రించాడు. మంగళవారం ఉదయం కిందకు వచ్చి చూడగా ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయి. లోపలికి వెళ్లి పరిశీలించగా బీరువా తాళాలు పగలగొట్టి తులంన్నర బంగారం, 10 తులాల వెండి వస్తువులను దొంగిలించినట్లు గుర్తించాడు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ రవికుమార్ తన సిబ్బందితో కలిసి సందర్శించి, వివరాలు సేకరించారు.

# ప్రతిభా పురస్కారం అందజేత

**సంస్థాన్ నారాయణపురం, మే19 (విజన్ ఆంధ్ర):**




హైదరాబాద్ రవీంద్రభారతి లోఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు "ప్రతిభా పురస్కారం - 2026" కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు దిశానిర్దేశం చేసిన ప్రధానోపాధ్యాయులను కూడా ఈ సందర్భంగా గౌరవ సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని గుండమల్ల అక్షిత పదవ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి 569 మార్కులు సాధించి నారాయణపురం మండల టాపర్‌గా నిలిచింది. ఆమె ప్రతిభను గుర్తిస్తూ ఐ ఫౌండేషన్ ప్రతినిధులు ప్రతిభా పురస్కారం అందజేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ... ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# చిట్యాలలో రైతు బజార్ ఏర్పాటు చేయాలి

## వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి రైతుల వినతి

**చిట్యాల, మే 19 (విజన్ ఆంధ్ర):**



చిట్యాల కేంద్రంలో రైతు బజార్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక రైతులు మంగళవారం వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేందర్ మోహన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ పీఏసీఎస్ చైర్మన్ నర్రా మోహన్‌రెడ్డి, కొణతం సత్తిరెడ్డి,జిట్ట బొందయ్య, కోమటిరెడ్డి రాంరెడ్డి తదితరులు మాట్లాడుతూ చిట్యాలలోని సర్వే నెంబర్ 471 పరిధిలో ఉన్న 13 గుంటల భూమిలో రైతు బజార్ ఏర్పాటుకు గతంలోనే సర్వేలు జరిగాయని గుర్తుచేశారు.అయితే,ఆ తర్వాత అధికారులు ఈ విషయాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల సమస్యపై సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ వెంటనే స్థానిక కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడారు.ఈ వ్యవహారంపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించినట్లు రైతులు సంతోషం వ్యక్తం చేశారు.

# మేడి అంజయ్యకు ఘనంగా సన్మానం

**ఆత్మకూర్(ఎం), మే 19 (విజన్ ఆంధ్ర):**



ఆత్మకూర్ పోస్టల్ జిడిఎస్ కూరెళ్ళ బిపిఎం గా మేడి అంజయ్యా ను ఏ ఐ జి డి ఎస్ నల్గొండ డివిజన్ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ఆత్మకూర్ ఎం పోస్టల్ ఎస్ పి ఎం సిబ్బంది ఘనంగా అంజయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా సబ్ పోస్ట్ మాస్టర్ ముద్దసాని వెంకట స్వామి గౌడ్ మాట్లాడుతూ తమ పని చేసుకున్నప్పుడే ఎవరికి ఆటంకాలు రావని ఆయన సూచించారు.మనం జాగ్రత్తతో పనిచేసే ఆత్మకూరు ఎస్ఓ కు మచ్చ లేకుండా చూసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.మన ఎస్ ఓ లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు పదవి రావడం హర్షనీయమని ఆయన అభినందించారు.అనంతరం ఏఐ జీడిఎస్ డివిజన్ అధ్యక్షుడు మాట్లాడుతూ పోస్టల్ లో ఎవరికీ అన్యాయం జరిగినా చిన్న చిన్న సమస్యలు ఏర్పడిన నేను మీకు ముందుండి పని చేస్తానని హామీ ఇచ్చారు నా మీద మీరంతా బాధ్యత పెట్టినందుకు శాయశక్తుల కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం పోస్టల్ ఎస్ పి యం వెంకటస్వామికి ఘనంగా సిబ్బంది సన్మానించారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ యూనియన్ నాయకులు పోలిశెట్టి నర్సయ్య గుప్తా పొన్న గాని జహంగీర్ గౌడ్ ఏ సురేష్ ఎం యాకూబ్ మణికంఠ ఎండి మతిన్ బ్రహ్మం స్వాతి త్రిష చిన్నం హారిక సహారా ఎండి అన్వర్ నవీన్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల రిజిస్ట్రేషన్ రెన్యువల్ పై అవగాహన సదస్సు

**మునుగోడు, మే19(విజన్ ఆంధ్ర):**



మునుగోడు మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం రోజున అశ్రీత స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో "గవర్నమెంట్ స్కీమ్స్ ఫర్ ఫ్యామిలీ బెనిఫిట్స్ లింకేజెస్" అవగహన కార్యక్రమాన్ని గ్రామా సర్పంచ్ రమాదేవి అధ్యక్షతన నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ,కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కుటుంబ బెనిఫిట్ స్కీమ్స్, పోస్టు ఆఫీస్ కార్మిక శాఖ అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాల నల్లగొండ కార్మికశాఖాధికారి రాజు, పోస్ట్ ఆఫీసర్ రమేష్ అశ్రీత సంస్థ కో. ఆర్డినేటర్ యం శోభారాణి-ఆాఎష్ట్రు కార్డు, సుఖన్య సమృద్ధి యోజన, లేబర్ కార్డ్స్, మొదలగు వాటిపై గ్రామ ప్రజలకు భవనం నిర్మాణం రంగాలైన సెంట్రింగ్, తాపీ, ఎలక్ట్రిషన్, ప్లంబర్, వడ్రంగి,పని చేసే మేస్త్రిలు, రోజు వారి కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో. గ్రామ పంచాయతీ సెక్రటరీ అశ్రీత, సిబ్బంది ధనమ్మ, కవిత, చిన్నారాయుడు, గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నవారు

# అందోజు శ్రీనివాసుకు జేఎన్‌టీయూ పీహెచ్‌డీ ప్రదానం

**సంస్థాన్ నారాయణపురం, మే 19 (విజన్ ఆంధ్ర):**



సంస్థాన్ నారాయణపురం మండలంలోని జనగామ గ్రామానికి చెందిన అందోజు రాములు కుమారుడు అందోజు శ్రీనివాసు జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (జేఎన్‌టీయూ) అనంతపురం నుండి పీహెచ్‌డీ పట్టాపొందారు. ప్రొఫెసర్ సునీత యాదవ్ పర్యవేక్షణలో ఆయన ఆంగ్ల నవలలు-చలనచిత్రాలపై చేసిన సామాజిక పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ లభించింది. మౌఖిక పరీక్షలో ప్రొఫెసర్ వై. ఎస్. శారద బాహ్య పరీక్షాధికారిగా వ్యవహరించగా, శ్రీనివాసు ప్రతిభను నిపుణులు అభినందించారు.సాహిత్యాన్ని, సినిమాను అనుసంధానిస్తూ స్థానిక చరిత్రలు, సాంస్కృతిక విలువలతో కూడిన చిత్రాలు రావాలని శ్రీనివాసు ఈ పరిశోధన ద్వారా స్పష్టం చేశారు. పీహెచ్‌డీ సాధించిన ఆయనను సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి.వి. నరసింహులు ప్రత్యేకంగా అభినందించారు.

## లింగమంతుల స్వామి జాతరలో ఏఎంసీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ప్రత్యేక పూజలు

పెన్ పహాడ్, మే 19 ( విజన్ ఆంధ్ర):



పెన్ పహాడ్ మండల కేంద్రంలో ని చౌడమ్మ తల్లి, లింగమంతుల స్వామి జాతర మహోత్సవం మంగళవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకలకు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు యాదవ సోదరులు, ఆలయ కమిటీ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ పూజా కార్యక్రమంలో జల్మాల్ కుంట గ్రామ సర్పంచ్ భూక్యా జమా నాయక్, ఉపసర్పంచ్ గుండెబోయిన జానయ్య, చౌడమ్మ గుడి సభ్యులు మున్న కొమ్ములయ్య, మార్కెట్ డైరెక్టర్ షేక్ అబ్దుల్ కరీం, పట్టణ ఉపాధ్యక్షులు బైరు నాగరాజు . కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పందిరి మల్లేష్, పిండిగా విజయ్ కుమార్, గార్లపాటి వెంకట్ రెడ్డి, వెన్న ఉపేందర్, రాపర్తి నాగరాజు, నియోజకవర్గ అధ్యక్షులు బంధం విష్ణు నాని, పట్టణ కాంగ్రెస్ నాయకులు షేక్ రహీం, కోడి కిరణ్, గద్దం నాగరాజు, నర్సింగ్ కిరణ్, మధు, షేక్ గౌస్ పాషా, పిల్లల నాగరాజు, ప్రదీప్, రాచకొండ శివమణి, లింగ .ఈ జాతర మహోత్సవంలో వార్డ్ మెంబర్ పోయిన గోపాల్‌తో పాటు స్థానిక ప్రముఖులు మెంత బోయిన లింగరాజు, బోల్క దేవయ్య, మొన్న కృష్ణ, మొల్క సందీప్, మొన్న లింగయ్య, మొన్న జానయ్య, మొన్న సైదులు, మొన్న గోపి, గుండెబోయిన గణేష్, బల్క రాము, బోల్క సైదులు, క్షణగాని రాంబాబు గౌడ్, సైదులు, చౌదయ్య, సునీల్ మరియు యాదవ సోదరులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

## రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేయాలి తహసీల్దార్ ఎస్. సూరయ్య

నడిగూడెం, మే 19 ( విజన్ ఆంధ్ర ):



మారుతున్న కాలానుగుణంగా ప్రతి రైతు తమ కుటుంబ ఆరోగ్య అవసరాల కోసం కనీసం అర ఎకరంలో అయినా ప్రకృతి వ్యవసాయం చేపట్టాలని తహసీల్దార్ సోంపంగు సూరయ్య పిలుపునిచ్చారు.మంగళవారం వల్లాపురంలో సిరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ప్రకృతి వ్యవసాయ రైతు చైతన్య యాత్ర"ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. గత 65 ఏళ్లుగా కొనసాగుతున్న రసాయన వ్యవసాయం కారణంగా భూసారం దెబ్బతిన్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భూమి సారాన్ని పునరుద్ధరించాలంటే రైతులు పశువుల పెంట, చెరువు మట్టిని పొలాలకు తరలించాలని సూచించారు. తొలకరి వర్షాలు కురిసిన వెంటనే జీలుగ, పిల్లి పెసర, జనుము వంటి పచ్చిరొట్ట పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. అనంతరం ఎస్ఐ గంధమళ్ల అజయ్ కుమార్ మాట్లాడుతూ, కొంతమంది రైతులు వరి కొయ్యకాల తర్వాత పొలాల్లో మిగిలిన చెత్తకు నిప్పంటించడం వల్ల నేలలో పంటకు మేలు చేసే సూక్ష్మజీవులు నశిస్తున్నాయని తెలిపారు. "నేల ఆరోగ్యమే పంట ఆరోగ్యం, పంట ఆరోగ్యమే మన ఆరోగ్యం" అని ఆయన పేర్కొన్నారు.పల్లె దవాఖాన వైద్యాధికారి డాక్టర్ గార్లపాటి హరినాథ్ మాట్లాడుతూ, మనిషి జీవితం ప్రకృతితో ముడిపడి ఉందని, అందువల్ల ప్రతి రైతు సహజ సిద్ధ వ్యవసాయంపై ఆసక్తి చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కేసగాని సరిత, పంచాయతీ కార్యదర్శి రణబోతు మల్లారెడ్డి, ఉప సర్పంచ్ కోట శేఖర్ రెడ్డి, డాక్టర్ కేసగాని లక్ష్మణ్, సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మెలుగూరి గోపయ్య, ఆదర్శ రైతులు బజ్జూరి వీరారెడ్డి, బజ్జూరి అచ్చిరెడ్డి, పల్లా యుగేందర్ రెడ్డి, పల్లా వెంకటరెడ్డి, అప్పిరెడ్డి, నిందుచర్ల వెంకటేశ్వర్లు, దుస్సా వెంకటేశ్వర్లు, నారాయణ రెడ్డి, నూకపంగు వెంకన్న, నూకపంగు ఈదయ్య, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మచ్చలేని మహనీయుడు కామ్రేడ్ సుందరయ్య

నడిగూడెం, మే 19 ( విజన్ ఆంధ్ర ):



మచ్చలేని మహనీయుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. మంగళవారం కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 41వ వర్ధంతి సందర్భంగా నడిగూడెం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ, భారతదేశ తొలి ప్రతిపక్ష నేతల్లో ఒకరైన సుందర రాంరెడ్డి తన పేరును "సుందరయ్య"గా మార్చుకుని పేదలందరికీ అండగా నిలిచిన మహనేత అని కొనియాడారు. తనకున్న వందల ఎకరాల సాగుభూమిని కడుపేదలకు పంచి, నిరాడంబర జీవితం గడిపిన ప్రజానాయకుడని పేర్కొన్నారు .సైకిల్‌పై పార్లమెంట్‌కు వెళ్లి నిజాయితీ, సరళతకు నిదర్శనంగా నిలిచారని తెలిపారు. తెలంగాణ దాస్య విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి రథసారథిగా నిలిచిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ప్రజా ఉద్యమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మల్లెల ఎంకన్న, కొరట్ల ప్రసాద్, తిరుమలి, శ్రీను, వీరయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలకు నిప్పు.. రైతులకు భారీ నష్టం

నడిగూడెం, మే 19 ( విజన్ ఆంధ్ర ):

రామాపురం గ్రామ పరిధి లోని వ్యవసాయ భూముల్లో సోమవారం రాత్రి ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి రైతులకు భారీ నష్టంవాటిల్లింది. ఈ ఘట నలో మందుల అనసూర్య మ్మకు చెందిన రెండు వ్యవసాయ మోటార్లు పూర్తిగా కాలిపోగా, పులి పిచ్చమ్మకు చెందిన విద్యుత్ వైర్లు కూడా దగ్ధమయ్యాయి.వరి కోత అనంతరం మిగిలిన కొయ్యలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగిందా? లేక షార్ట్ సర్క్యూట్ కారణమా? అనే అంశాలపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని బాధిత రైతులు తెలిపారు. అగ్ని వేగంగా వ్యాపించడంతో సమీపంలోని వ్యవసాయ పరికరాలు, విద్యుత్ సామగ్రి మంటల్లో చిక్కుకుని నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ, వరి కొయ్యలకు నిప్పు పెట్టే చర్యలు ప్రమాదాలకు దారితీస్తాయని, దీంతో పంటలతో పాటు వ్యవసాయ పరికరాలు, విద్యుత్ మౌలిక వసతులు కూడా దెబ్బతింటాయని పేర్కొన్నారు. అధికారులు వెంటనే స్పందించి ఘటనపై విచారణ జరిపి, బాధిత రైతులకు నష్టపరిహారం అందించాలని కోరారు.

## ఘనంగా అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నడిగూడెం, మే 19 ( విజన్ ఆంధ్ర ):



మండలంలోని తెల్లబల్లి గ్రామంలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని సోమవారం బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్ మహారాజ్ ఘనంగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన హక్కులు సమాజంలోని అన్ని వర్గాలకు సమానంగా అందాలని, వాటి రక్షణ కోసం ప్రజలు ఐక్యంగా పోరాడాలని సూచించారు.దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు దక్కాల్సిన అవకాశాలు కొద్ది శాతం అగ్రవర్గాల చేతుల్లోకి వెళ్లిపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రాబోయే రోజుల్లో సామాజిక న్యాయం కోసం జరిగే పోరాటంలో సబ్బండ వర్గాలు ఒక్కటిగా నిలవాలని కోరారు.డాక్టర్ అంబేద్కర్ ప్రజలకు ఓటు అనే గొప్ప ఆయుధాన్ని ఇచ్చారని, అయితే కొందరు డబ్బు, మద్యం కోసం ఓటును అమ్ముకోవడం వల్ల తమ భవిష్యత్తును తామే దెబ్బతీసుకుంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు చైతన్యంతో తమ హక్కులను కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, మాజీ నాయకులు, గ్రామ ప్రజలు, అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## మైనర్‌పై అత్యాచారం కేసులో నిందితుడికి 33 ఏళ్ల జైలు శిక్ష

పెన్ పహాడ్, మే 19 ( విజన్ ఆంధ్ర):

మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి సూర్యాపేట కోర్టు 33 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ సంచలన తీర్పునిచ్చింది. బాధితురాలికి రూ. 5 లక్షల ఆర్థిక పరిహారం చెల్లించాలని న్యాయస్థానం ఆదేశించింది. పోలీసులు ఈ కేసు దర్యాప్తు, తీర్పు వివరాలను వెల్లడించారు.2019లో పెన్‌పహాడ్ మండల పరిధిలోని ఒక గ్రామానికి చెందిన పారపంగి అలెందర్ అనే వ్యక్తి, మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడ్డాడు. బాధిత బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో , అత్యాచారం కేసులు నమోదయ్యాయి. అప్పటి సూర్యాపేట డివిజన్ డీఎస్పీ కేసును దర్యాప్తు చేసి, బలమైన సాక్ష్యాధారాలతో కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.సూర్యాపేట ఫస్ట్ ఏడీజే కోర్టు (ఇన్‌ఛార్జ్ స్పెషల్ పోక్సో కోర్టు) న్యాయమూర్తి ఈ కేసును విచారించారు. ప్రాసిక్యూషన్ తరపున పీపీ రఘురామయ్య బలమైన వాదనలు వినిపించారు. సాక్ష్యాలు, వైద్య నివేదికలను పరిశీలించిన న్యాయస్థానం, అలెందర్‌ను నేరస్థుడిగా నిర్ధారిస్తూ 33 ఏళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చింది.ప్రస్తుత డీఎస్పీ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో సీఐ రాజశేఖర్, ఎస్ఐ గోపికృష్ణ కోర్టు విచారణను నిరంతరం పర్యవేక్షించారు. సాక్షులను సకాలంలో కోర్టులో ప్రవేశపెట్టిన కోర్టు కానిస్టేబుల్ యాసిన్, బాధితురాలికి అండగా నిలిచిన భరోసా సెంటర్ సపోర్ట్ పర్సన్ జ్యోతి, కోర్టు లైజన్ ఆఫీసర్ శ్రీకాంత్‌లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులు వేగవంతం చేయాలి

నడిగూడెం, మే 19 ( విజన్ ఆంధ్ర ):



మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి బి. శిరీష అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉపముఖ్య కార్యనిర్వహణాధికారి మహాలక్ష్మితో కలిసి ఆమె నిర్మాణ పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలలో పెరుగుతున్న ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణకు ఈ యూనిట్ కీలకమని, పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. ఇటీవల కురిసిన గాలివానల కారణంగా విద్యుత్ స్తంభాలు కూలిపోవడం తో యూనిట్ వద్ద విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని ఏఈ లావణ్య వారి దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై స్పందించిన జడ్పీ సీఈవో బి. శిరీష, రెండు రోజుల్లోగావిద్యుత్‌శాఖ అధికారులతో సమన్వయం చేసి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని సూచించారు. అలాగే నిర్మాణ పనులు ఆలస్యం కాకుండా అవసరమైన చర్యలు తీసుకుని త్వరలోనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ పరిశీలన కార్యక్రమంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్, ఎంపీవో విజయలక్ష్మి, ఏఈ పీఆర్ లావణ్య, సర్పంచ్ దున్న శ్రీనివాస్, నడిగూడెం పంచాయతీ కార్యదర్శి ఉమారాణిపాల్గొన్నారు.

## శాంతినగర్‌లో ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు.

అనంతగిరి, మే 19 (విజన్ ఆంధ్ర):



బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు శాంతినగర్ ప్రాంతంలో పోలీసులు ప్రత్యేక చెక్‌పోస్ట్ ఏర్పాటు చేశారు. చెక్‌పోస్ట్ వద్ద వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ అనుమానాస్పద రవాణాపై నిఘా కొనసాగిస్తున్నారు.చెక్‌పోస్ట్ ఏర్పాటును పట్టణ సీఐ శివశంకర్ స్వయంగా పరిశీలించి పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు కూడా అనుమానాస్పద కార్యకలాపాలపై సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సై సుధీర్ కుమార్, ఏఎస్ఐ జానీ మియా,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.